క్లుప్తంగా

ఖాతాదారులకు మెరుగైన సేవలు

గుర్ల: డీసీసీబీ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని బ్యాంకు అధికారులకు డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున సూచించారు. మండల కేంద్రంలోని డీసీసీబీ బ్రాంచిని ఆయన మంగళవారం సందర్శించారు. రైతులకు అవసరమైన రుణాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందించాల్సిన బాధ్యత డీసీసీబీపై ఉందన్నారు. డిపాజిట్ల సేకరణలో గుర్ల బ్రాంచి ముందుండాలని బ్యాంకు మేనేజర్ నిసేదిత, సిబ్బంది శ్రీనివాసరావు, వెంకటరమణలకు సూచించారు.

ఎరువులను బ్లాక్ చేస్తే లైసెన్స్ రద్దు



ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న మండల ప్రత్యేకాధికారి

గుర్ల: ఎరువులను ప్రైవేట్ దుకాణదారులు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్మకాలు చేపడితే అనుమతులు రద్దు చేస్తామని మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు హెచ్చరించారు. మండలంలోని గూడేం జంక్షన్ వద్దనున్న ఎరువుల దుకాణంలో ఆయన మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఎరువులు దుకాణంలో రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు మాత్రమే అందించాలని, అనవసర ఎరువులు అందిస్తే దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల దుకాణంలో తనిఖీలు చేపట్టిన వారిలో ఏవో తిరుపతిరావు ఉన్నారు.

రక్షిత మంచినీటి పథకాలు శుభ్రం చేయండి



బోడసింగిపేటలో మంచినీటి ట్యాంక్‌లను పరిశీలిస్తున్న డీపీవో

బొండపల్లి: మండలంలోని బోడసింగిపేట గ్రామంలోని రక్షిత మంచి నీటి పథకాలు ట్యాంక్‌లను మంగళవారం డీపీవో డి.మల్లికార్జునరావు పరిశీలంచారు. ప్రతి 15రోజులకు ఒకసారి తప్పనిసరిగా ట్యాంక్‌లను శుభ్రం చేయడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రమేష్‌కు సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో ఎ.రఘుపతిరావు, సర్పంచ్ ఎం.జానికీరామ్ ఉన్నారు.

పిల్లల బరువు పెరుగుదలపై ప్రత్యేక దృష్టి



సెక్టార్ సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో

దత్తిరాజేరు: అంగన్‌వాడీ కేంద్రాలలో చదివే పిల్లల బరువు పెరుగుదలపై కార్యకర్తలు దృష్టి సారించాలని సీడీపీవో రాజేశ్వరి అన్నారు. కే కొత్తవలస వద్ద మంగళవారం జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. పిల్లలు పెరుగుదల వయస్సులో ఉన్నారు కాబట్టి పాలు, పప్పులు, కోడిగుడ్లు, కూరగాయలు, ఆకు కూరలు కేంద్రంలో ఆహారం రూపంలో ఇవ్వడంతో పాటు, ఇంటి వద్ద కూడా అందజేయాలని తల్లులకు చెప్పాలని అన్నారు. కేంద్రంలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తే పిల్లలకు కేంద్రాలకు రావాలన్న ఆసక్తి పెరుగుతుందన్నారు.

డ్వాక్రా సంఘాల నిధుల జమకు తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న స్త్రీ నిధి ఏజీఎం కామరాజు

వీరఘట్టం: డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాలో ఉన్న నిధులను జిల్లా సమాఖ్య ఖాతాకు జమ చేసేందుకు మంగళవారం గ్రామ సంఘాల అధ్యక్షులు తీర్మానాలు చేశారు. స్త్రీనిధి ఏజీఎం కామరాజు ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అందరూ పాటించాలని సూచించారు. ఆర్థిక వనరులు కచ్చితంగా ఎంత ఉన్నాయో నిర్ధారణ అవుతుందని, తద్వారా తిరిగి ప్రభుత్వం నుంచి రుణాలను పొందవచ్చునని సూచించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి, ఏపీఎం కె.రాము తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మెరకముడిదాం: మండలంలోని గర్భాం జంక్షన్ వద్ద మంగళవారం బుధరాయవలస ఎస్‌ఐ జె.లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో అటుగా వచ్చిన పలు వాహనాలను తనిఖీలు చేపట్టారు. రికార్డులు సరిగా లేని పలు వాహనాలకు అపరాధ రుసుం విధించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నమ్మక ద్రోహానికి చిరునామా చంద్రబాబు



బల్లంకిలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు

శృంగవరపుకోట:

నమ్మకద్రోహానికి, మోసానికి చిరునామా అయిన చంద్రబాబు ఎన్నికల వేళ అబద్ధపు హామీలు ఇచ్చి మరోమారు రాష్ట్ర ప్రజానీకాన్ని నిండా ముంచేశారని మాజీ ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు, శోభా హైమావతి ధ్వజమెత్తారు. మండలంలో పెదఖండేపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మోపాడ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటికి వెళ్లి ఎన్నికల్లో కూటమి ఇచ్చిన మేనిఫెస్టో వివరించి, ప్రభుత్వం ఎగ్గొట్టిన సంక్షేమ పథకాలు, ప్రజలు నష్టపోయిన తీరు వివరించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకాడ రాంబాబు, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, మాజీ సర్పంచ్ సాంబరాజు, రంబ వెంకటరమణ, మేరపురెడ్డి చినబాబు, యర్రపాటి సూర్యనారాయణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎమ్పీటీసీ సభ్యులు, గ్రామపెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెదఖండేపల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు శ్రీనివాసరావు, హైమావతి తదితరులు

వేపాడలో..

వేపాడ మండలంలో పార్టీ మండల పార్టీ మమ్ములూరి జగ్గుబాబు నేతృత్వంలో మంగళవారం బల్లంకి గ్రామంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ బల్లంకి కనకరాజు, బోజంకి శ్రీను, ఆకుల సత్తిబాబు, కేదారి శ్రీను, వరలక్ష్మి, బొడ్డు శ్రీనివాస్, బి.అప్పారావు, ఒబ్బిన జగ్గారావు, లంక రాము, కణితి ఆశీర్వాదం, క్రాంతి, డేగల శ్రీను, జి.మహేష్, బి.నాయుడు, పల్లి ఈశ్వరరావు తదితరులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సర్కారు చేసిన మోసాలు, ఎగ్గొట్టిన సంక్షేమ పథకాలను వివరించారు.

చంద్రబాబు మోసాలను నిలదీయండి



జామి: విజినిగిరిలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జామి: చంద్రబాబు మోసాలను ప్రజలు నిలదీయాలని వెఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ అన్నారు. మండలంలోని విజినిగిరి గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఆయా కుటుంబాలకు కూటమి ప్రభుత్వం వలన ఎంత నష్టం జరిగింది అనేది వివరించారు. ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్లె సరయు, ఎంపీపీ సబ్బవరపు అరుణ, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అల్లు అవినాష్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఫణిబాబు, స్థానిక సర్పంచ్ కిలారి సూర్యారావు, నేతలు పిన్నింటి రవికుమార్, లగుడు దేముడు, ఎస్.అప్పలరాజు, గేదెల రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం.. మధ్యవర్తిత్వం

చీపురుపల్లి: మధ్యవర్తిత్వం ద్వారా ఉభయ వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ అన్నారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక కోర్టు హాలులో మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన మీడియేటర్స్ న్యాయవాదులకు, కోర్టు సిబ్బంది, కక్షిదారులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన న్యాయవాదులు మధ్యవర్తిత్వాన్ని మరింతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మధ్యవర్తిత్వం అనే ప్రక్రియ ఎంతో సులువైనదని ఎంతో విలువైనదని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా 90 రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే మనోవర్తి కేసులు, ప్రమాద బీమా కేసులు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులను సునాయసంగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కేసుల్లో మధ్యవర్తులు ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. అంతకు ముందు పట్టణంలోని సబ్‌జైల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన న్యాయవాదులు కె.జగదీశ్వరరావు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్

జగన్ దృష్టికి జిల్లా సమస్యలు

- మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకువెళ్లినట్టు పీఏసీ మెంబర్, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ చెప్పారు. మంగళవారం తాడేపల్లిలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పొలిటికల్ ఎడ్వైజరీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్యాయాలపై త్వరలో యాప్ తీసుకొస్తున్నట్టు జగన్ ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ, ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ఆ యాప్‌లో ఆధారాలతో సహా నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలో యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నారని, కూటమి ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, జిల్లా పర్యటన చేయాలని జగన్‌ను కోరినట్టు చెప్పారు.



మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

జగన్‌ను కలిసిన బొత్స



మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

దత్తిరాజేరు: గజపతినగరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు బొత్స అప్పలనర్సయ్య వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం కలిశారు. తాడేపల్లిలో జరిగిన పార్టీ ముఖ్య నాయకులు సమావేశానికి హాజరైన ఆయన సమావేశ అనంతరం జగన్‌ను కలసి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితిని వివరించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి గ్రామాలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హమీలు అమలు చేయక పోవడంతో ప్రజల తిరగబడుతున్నారని వివరించారు. పార్టీని మరింత పటిష్టం చేయడం కోసం కష్ట పడాలని జగనన్న సూచించినట్టు చెప్పారు.

పర్లలో కేంద్ర బృందం పర్యటన



పర్ల సచివాలయంలో సర్వే నిర్వహిస్తున్న కేంద్ర బృందం

చీపురుపల్లి: మండలంలోని పర్ల గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కేంద్ర బృందం పర్యటించింది. పర్ల గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతను పర్యవేక్షించేందుకు మంగళవారం కేంద్ర బృందం ప్రతినిధులు ఎల్.హారిక, టి.వినోద్ పరిశీలించారు. గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం తదితర కార్యాలయాల్లో మరుగుదొడ్ల వినియోగం, నిర్వహణ, పరిశుభ్రత, తడి, పొడి చెత్త సేకరణ వంటి అంశాలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహంతి అప్పలనాయుడు, ఇన్‌చార్జి ఎంపీడీవో సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ అశోక్, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు నిర్మాణానికి శంకుస్థాపన



తాగునీటి బోరు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కందిపేట గ్రామంలో తాగునీటి బోరు నిర్మాణానికి వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం శంకుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు, స్థానిక సర్పంచు మీసాల నాగభూషణ్, మాజీ సర్పంచులు కంది జయకృష్ణ, అలమండ అప్పలనాయుడు చేతులు మీదగా బోరు నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ.1.2లక్షలతో బోరు నిర్మాణాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో స్థానికులు కంది అప్పలనాయుడు, కంది రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలన మోసపూరితం



కెంగువ గ్రామంలో గ్రామస్తులకు చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గజపతినగరం రూరల్: కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేశారని జెడ్పీటీసీ గార తవుడు అన్నారు. మండలంలోని కెంగువ గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి మోసపూరిత హామీలను ఇచ్చారన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బూడి వెంకటరావు, కె.పైడపునాయుడు, బి.త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి పోరాటానికి సహకరించండి



బొడ్డవరలో జిందాల్ నిర్వాసితుల నిరసన

శృంగవరపుకోట: జిందాల్ కంపెనీ కోసం భూములిచ్చి నిర్వాసితులైన రైతుల కోసం ఉమ్మడిగా పోరాడేందుకు రాజకీయ పార్టీల నేతలు అంతా ఊతమిచ్చి, కలిసి రావాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ కోరారు. మంగళవారం బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులతో కలిసి ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు, శోభా హైమావతి నిర్వాసితుల పోరాటానికి మద్దతు పలకటం శుభపరిణామం అని, ప్రధాన ప్రతిపక్షం రైతులకు అండగా నిలవడం ఉద్యమానికి మరింత ఊపిరి పోసిందన్నారు. ఇప్పటికే మేధావులు, ప్రజాసంఘాల నేతలు, నిర్వాసితుల పోరాటానికి సంఘీభావం తెలిపారన్నారు. నాడు జిందాల్‌కు భూములు ఇవ్వొద్దని రైతుల పక్షాన పోరాటం చేసిన తెలుగుదేశం పార్టీ పెద్దలతో పాటూ ఇతర రాజకీయ పక్షాల నేతలు రైతులు పోరాటానికి మద్దతిచ్చి భాగస్వాములు కావాలన్నారు.

సచివాలయ ఉద్యోగులకు సన్మానం



సచివాలయ సిబ్బందిని సన్మానిస్తున్న సర్పంచ్ పార్వతి, వైఎస్సార్‌సీపీ నాయకుడు నరేష్‌కుమార్ తదితరులు

మెరకముడిదాం: మండలంలోని కొర్లాం గ్రామ పంచాయతీ సచివాలయం ఉద్యోగులు పలువురికి ఇటీవల బదిలీ అయ్యింది. బదిలీ అయిన సచివాలయ సిబ్బందిని మంగళవారం స్థానిక సర్పంచ్ బూర్లె పార్వతి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బూర్లె నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఆరుగురు సిబ్బందిని దుశ్శాలువలతో సత్కరించారు. అనంతరం నరేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించిననాడే వారికి మంచి పేరు ప్రఖ్యాతలతో పాటూ, గౌరవం వుంటుందన్నారు. కార్యక్రమంలో బూర్లె సురేష్‌కుమార్, పలువురు గ్రామపెద్దలు, యువకులు పాల్గొని వీడ్కోలు పలికారు.

మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

లక్కవరపుకోట:

తనను నమ్మి ఓట్లేసిన జనాన్ని మోసం చేయడం చంద్రబాబుకు ఆనవాయితీగా వస్తోందని నయవంచన, మోసానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కల్లేపల్లి,రేగ గ్రామాల్లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలకు వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఎంపీపీ శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వివరించి వాటిల్లో ఎన్ని అమలు చేశారో వారికి వివరించారు. చంద్రబాబు మోసకారి అని ధ్వజమెత్తారు. చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించాలన్నారు. కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన మామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేగ సర్పంచ్ రావాడ నీలకంఠం, రేగ, నర్సంపేట ఎంపీటీసీలు బొడ్డు గణపతి, భూమిరెడ్డి స్వామినాయుడు, పార్టీ నాయకులు తూర్పాటి అప్పలరాజు, నక్క కృష్ణ, బోకం అప్పారావు, భూమిరెడ్డి రామారావు, జక్కాన సింహాద్రిప్పడు, కొట్యాడ మహేష్, పప్పల ఈశ్వరరావు, దుంగ వెంకటరమణ, సీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనంతా మోసం..

దత్తిరాజేరు: కూటమి ఏడాది పాలనంతా మోసమని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున అన్నారు. దత్తిరాజేరు, గొభ్యాం, విందృవాసి, వి.కృష్టాపురం, పెదమానాపురం, ఇంగిలాపల్లి గ్రామాల్లో మంగళవారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి పాలన మోసపూరితమన్నారు. కార్యక్రమంలో ఇంగిలాపల్లిలో స్థానిక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఆయా గ్రామాల నాయకులు మహదేవ్ ఫణీంద్రుడు, మజ్జి అప్పలనాయుడు, వంగపండు లక్షునాయుడు, రంభ చంద్రశేఖర్, కిలుగు కనకరాజు, గురుబిల్లి ఆదినారాయణ, సంజీవి, సురేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మోసకారి చంద్రబాబు

గంట్యాడ: మోసకారి ముఖ్యమంత్రి చంద్రబాబు అని జెడ్పీటీసీ వర్రి నరసింహామూర్తి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ అన్నారు. మండలంలోని చినమానాపురం, కితుబర్తి గ్రామాల్లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాగరపు అప్పారావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వర్రి మల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి జాగరపు సత్యారావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కె.విజయ్, ఉపాధ్యక్షుడు పాటుపు రెడ్డి వెంకటరావు, పార్టీ నాయకులు కృష్ణంరాజు, చప్పశ్రీను, చప్ప చిన్న పాల్గొన్నారు.

మోసాల బాబును నిలదీయండి

బొండపల్లి: మండలంలోని కొండకిండం, రాచకిండం, కిండం అగ్రహారం, చామలవలస గ్రామాలలో మంగళవారం ఎంపీపీ చల్లా చలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బాబు ఎన్నికల హామీల కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం బూటకపు హామీలిచ్చి ఎన్నికల్లో గెలిచి ప్రజలను మోసం చేసిందని, మోసం చేసిన నాయకులను నిలదీయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లి రఘు, మహంతి రమణ, ఎం.చలంనాయుడు, ఎస్.పెంటంనాయుడు, పెద్దమజ్జి గోపి, బుంగ దేవుడు, తాడ్డి ప్రకాష్, సీహెచ్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల చంద్రబాబు మోసపూరిత పాలన

చీపురుపల్లి రూరల్(గరివిడి): రాష్ట్రంలో అబద్ధాలతోనే చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబును క్షమించకూడదని గరివిడి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. గరివిడి మండలంలోని విపి.రేగ, విజయరాంపురం గ్రామాల్లో చంద్రబాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు ఎస్.ఈశ్వరరావు, పి.కుమార్, ఎంపీటీసీ కడుమల రాంబాబు, వైస్ సర్పంచు పాసి రాము, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు,వై వైస్ ఎంపీపీ జి.శ్రీరాములనాయుడు, పలు పంచాయతీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు గుడివాడ తమ్మినాయుడు, ఎల్లంటి పోలీస్ నాయుడు, రఘుమండ శ్రీదేవి, అలమండ అప్పలనాయుడు, ముద్దాడ రమణ, గుంటుబారిక లక్ష్మణ, బి కార్తీక్ ప్రజలు పాల్గొన్నారు.



దత్తిరాజేరు: ఇంగిలాపల్లిలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ



లక్కవరపుకోట: కల్లేపల్లి గ్రామంలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు



గంట్యాడ: చినమానాపురంలో కూటమి ప్రభుత్వం మోసాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు



బొండపల్లి: కొండకిండం గ్రామంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చంద్రబాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమంలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జిందాల్ తెరిపించాలని వినతి

కొత్తవలస: అప్పన్నపాలెం గ్రామ సమీపంలో గల జిందాల్ ఫెర్రో ఎల్లాయిస్ కర్మాగారాన్ని తెరిపించేందుకు కృషి చేయాలని కోరుతూ జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుకి కర్మాగార టీఎన్‌టీయూసీ గౌరవ అధ్యక్షుడు లెంక శ్రీను ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. కర్మాగారం కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభమైన ఆరు మాసాల్లోనే మూతబడింది. కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పరిశ్రమను తెరిపించాలని మంత్రిని వేడుకున్నారు.

గూడ్స్ ట్రైన్‌లో మంటలు

గజపతినగరం: గజపతినగరం రైల్వే స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం గూడ్స్ ట్రైన్‌లో మంటలు వ్యాపించాయి. స్టేషన్ మాస్టర్ రామకృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. రాయగడ నుంచి విశాఖపట్నం వైపు ప్రయాణిస్తున్న గూడ్స్ గజపతినగరం రైల్వేస్టేషన్ వచ్చేసరికి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్టేషన్ సిబ్బంది అందించిన సమాచారం మేరకు గజపతినగరం అగ్నిమాపక సిబ్బంది వెళ్లి మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో రూ.10వేలు విలువైన బొగ్గు కాలిపోయినట్టు అగ్నిమాపక శాఖ అధికారి ఎమ్.ఎస్.వి.రవిప్రసాద్ తెలిపారు.